ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 23.06.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ మెట్రో రెండో దశ పై చర్చిస్తున్నారు.
2. ప్రతిభ కలిగిన వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.
3. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు నుంచి విత్తన మేళాలు ప్రారంభమయ్యాయి.
4. రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

--------------------------------

**రేవంత్**

కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ ఉదయంసమావేశం అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ, తెలంగాణలో కీలక ప్రాజెక్టులపై చర్చించారు. మెట్రో ఫేజ్-2 విస్తరణ, ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి రుణం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించినట్టు సమాచారం. రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో నిన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి సమావేశమై ఐఆర్‌ఎఫ్‌సీ రుణం అంశంపై చర్చించారు. ఈనేపథ్యంలో ఇవాళ ఖట్టర్‌తో జరిగిన సమావేశంలో అశ్వినీ వైష్ణవ్ కూడా పాల్గొన్నారు.

**డెస్క్**

------------------------------

**వాకిటి శ్రీహరి**

ప్రతిభ కలిగిన వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మహబూబ్‌నగర్ లో ఆధునిక క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేసి మంత్రి మాట్లాడుతూ.....

**బైట్: రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి**

**పీటీసీ – మహబూబ్ నగర్**

------------------------------

**వివేక్ వెంకటస్వామి**

రాష్ట్రంలో బాలికల విద్యకు ప్రాధాన్యమిస్తున్నామని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా భీమారంలోని కేజీబీవీ పాఠశాలలో అదనపు డార్మెటరీ గదులను కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం పారుపల్లిలో లక్ష్మీదేవి బోనాల జాతరకు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

**బైట్....మంత్రి వివేక్ వెంకటస్వామి**

**పీటీసీ - మంచిర్యాల**

--------------------------------

**అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**బైట్ - అడ్లూరి**

**పీటీసీ - జగిత్యాల**

--------------------------------

**శ్రీధర్ బాబు**

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకరించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో సమావేశమైన ఆయన, 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' లక్ష్యాల సాధనకు అవసరమైన పలు ప్రతిపాదనలను వివరించారు. ఏరో-డిఫెన్స్ కారిడార్, రెండు మెగా లెదర్ పార్కులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**డెస్క్**

---------------------------------

**బండి సంజయ్**

భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు. పార్టీ, వ్యక్తులు, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ అని, దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనేనని తెలిపారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఈ రోజు బండి సంజయ్ న్యూఢిల్లీలో ఘనంగా నివాళులు అర్పించారు.

**డెస్క్**

---------------------------------

**శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి**

భారతీయ జన సంఘ్ స్థాపకులు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు సీహెచ్. విద్యాసాగర్ రావు, బండారు దత్తాత్రేయలతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

**HYD –PTC**

----------------------------------

**బీఐఎస్**

హైదరాబాద్‌లోని అబిడ్స్ ప్రాంతంలోని ఓ నగల దుకాణంపై భారతీయ ప్రమాణాల బ్యూరో (బీఐఎస్) అధికారులు దాడులు నిర్వహించారు. బీఐఎస్ హాల్‌మార్కింగ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ హాల్‌మార్క్ లేని బంగారు ఆభరణాలు, పాత హాల్‌మార్క్ గుర్తులతో ఉన్న నగలను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ తనిఖీల్లో ఉంగరాలు, నెక్లెస్‌లు, పెండెంట్లు సహా సుమారు 1.6 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

**పీఎస్**

-------------------------------------

**వాకిటి**

తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన ఒలింపిక్ డే రన్–2026 కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఒలింపిక్ జ్యోతిని తీసుకువచ్చిన క్రీడాకారులను మంత్రి అభినందించారు. ఒలింపిక్ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.  2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు.

**డెస్క్**

--------------------------------

**ఆది శ్రీనివాస్**

రైతును రాజుగా చేయడమే,ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్  అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా  వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో  విత్తనమేళా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరిగడ్డ గ్రామ రైతు వేదికలో విత్తనమేళాలో ఆయన మాట్లాడుతూ....

**బైట్ – ఆది శ్రీనివాస్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-----------------------------

**విత్తన మేళా**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వ్యవసాయ డివిజన్ పరిధిలోని అన్ని రైతు వేదికల్లో ఈరోజు నుంచి ఈ నెల 30వ తేదీ వరకు విత్తన మేళా నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి నరేందర్ తెలిపారు.

**పీటీసీ - మంచిర్యాల**

-----------------------------------

**రైతు వేదిక**

మహబూబాబాద్ లో విత్తన మేళాను స్థానిక శాసన సభ్యులు డాక్టర్ మురళీ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ విత్తన స్టాల్స్ ను ఆయన పరిశీలించి, రైతులతో మాట్లాడి అందుబాటులో ఉన్న విత్తనాల నాణ్యత, సాగు విధానాల గురించి వివరాలు తెలుసుకున్నారు.

**పీటీసీ - మహబూబాబాద్**

--------------------

**విత్తన మేళా - భద్రాద్రి**

వానాకాలం సీజన్‌లో సన్న రకాల వరి సాగును ప్రోత్సహిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ఈ నెల 29వ తేదీ వరకు విత్తన మేళాలు నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు.

**పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం**

-----------------------------

**నల్గొండ విత్తనమేళా**

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విత్తన మేళాలు ఏర్పాటు చేసిందని నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ తెలిపారు.. పానగల్ రైతు

వేదికలో విత్తన మేళాను ఆయన ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన విత్తన స్టాళ్లను పరిశీలించారు.

**పీటీసీ - నల్గొండ**

------------------------------

**రైతు నిర్మల్**

ఈనెల 23 న నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో విత్తన మేళాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తెలిపారు. ఇందులో ప్రభుత్వం అందిస్తున్న ఎనిమిది రకాల సన్న రకం వరి విత్తనాలు, నువ్వులు, పెసలు, కంది, నానో యూరియా నానో డిఏపి లభిస్తాయని పేర్కొన్నారు.

**పీటీసీ - నిర్మల్**

------------------------------

**శాస్త్రవేత్త**

జులై 10వ తేదీ వరకు వర్షాలు పడితే వర్ష ఆధారిత పంటలు కూడా నిరభ్యంతరంగా సాగు చేసుకోవచ్చు అని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు సూచించారు.

**పీటీసీ - కరీంనగర్**

----------------------------------

**వాతావరణం**

తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కూడా పడే అవకాశముందని పేర్కొంది. ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఈరోజు వడగాల్పులు కొనసాగవచ్చని హెచ్చరించింది. అలాగే ఈరోజు ఉత్తర తెలంగాణలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో

ఈదురుగాలులు, ఉరుములు, తీవ్రమైన మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**పీఎస్**

------------------------------------

**అంతర్జాతీయ మహిళా ఇంజనీరింగ్ దినోత్సవం**

ఈరోజు అంతర్జాతీయ మహిళా ఇంజనీరింగ్ దినోత్సవం జరుపుకుంటున్నారు. ఇంజనీరింగ్, సైన్స్, టెక్నాలజీ రంగాలలో మహిళలు సాధిస్తున్న విజయాలను గుర్తించి, వారిని అభినందించడం కోసం ఈరోజును కేటాయించారు. ఇంజనీరింగ్ రంగంలో లింగ వివక్షను రూపుమాపి, ఎక్కువ మంది యువతులు STEM అంటే.. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మాథ్స్ కెరీర్‌లను ఎంచుకునేలా ప్రోత్సహించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం.

**జీఎస్**

------------------------------

**విద్యుత్**

విద్యుత్ సరఫరా మెరుగుపర్చేందుకు కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్టు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ వేణుమాధవ్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలంలో కొత్తగా నిర్మించబోయే కొత్త సబ్‌స్టేషన్ల ప్రదేశాలను ఆయన పరిశీలించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఈ సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామన్నారు.

**పీటీసీ - సిరిసిల్ల**

-----------------------------------